క్లుప్తంగా

నేటి నుంచి జగనన్న సురక్ష

మద్దిపూడి: మండలంలోని సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో నేటి నుంచి జగనన్న సురక్షా కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ఎంపీడీఓ కే రాజశేఖర్ శుక్రవారం తెలిపారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 సేవలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. గ్రామాల్లో కులం, ఆదాయం, జనన, మరణ, ఒన్‌బీ, అడంగల్, మ్యారేజీ తదితర 11 రకాల ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సచివాలయాల ద్వార ఉచితంగా అందజేస్తారన్నారు. జగనన్న సురక్షా కార్యక్రమం జులై 8 వ తేదీ వరకు స్పెషల్‌డ్రైవ్ ఏర్పాటు చేశారన్నారు. జులై 1 న మద్దిపూడి, గుండ్లసముద్రం, 3 న కెల్లంపల్లి, అంకేపల్లి 5న పస్నూరు, కూచిపూడి, 7న కాకర్ల, జువ్విగుంట, 10 న చిలంకూరు, ధర్మవరం, 12 న చిమట, తంగెళ్ల, 14 న గార్లపేట గ్రామంలో జరుగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

పొగాకు రైతులు పచ్చిరొట్ట విత్తనాలు నాటుకోవాలి



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: పొగాకు రైతులు పచ్చిరొట్ట విత్తనాలు నాటుకుంటే తమ భూములు సారవంతమై అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు శుక్రువారం సూచించారు. స్థానిక వేలం కేంద్రానికి పొందూరు గ్రామానికి చెందిన రైతులు 1074 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 1051 కొనుగోలు చేశారు. 23 పొగాకు బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ. 245 పలకగా, కనిష్ట ధర రూ.159, సరాసరి ధర రూ.214.41 పలికింది. ఈ వేలంలో మొత్తం 33 మంది వ్యాపారులు పాల్గొన్నారన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం

కనిగిరి రూరల్: సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక దర్శి చెంచయ్య భవన్‌లో శుక్రవారం ఆదర్శ వివాహం చేశారు. స్థానిక పాతూరుకు చెందిన సయ్యద్ మొబీనాకు, వీరరాంపురానికి చెందిన మచ్చ వినయ్‌లకు పెళ్లి చేశారు. దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి పందిటి మోహన్, గుజ్జుల బాలిరెడ్డి, జీపీ రామారావు, పవన్, వీర రాంపురం సర్పంచ్ శివ నారాయణ, మచ్చ వెంకటేశ్వర్లు, కొండెపోగు రాబర్ట్, కాంతారావు, గాలం రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి

కనిగిరి రూరల్: పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ట్రూ అప్ సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ శుక్రవారం స్థానిక ఆర్డీఓ ఆఫీసు వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. గుజ్జుల బాలిరెడ్డి, జీపీ రామారావు, జి. గాయత్రి, పవన్ కళ్యాణ్, జి. తిరుపాలు, సయ్యద్ అంరుల్లా, ఆర్. రామయ్య, సయ్యద్ షరీఫ్, ఎస్‌డీ ఆఫ్రాజ్, ఇమాం హుస్సేన్, అంజమ్మ, చిన్నక్క, కాశయ్య పాల్గొన్నారు.

నేతన్న నేస్తం చేనేతలకు వరం

కనిగిరి రూరల్: నేతన్న నేస్తం పథకం చేనేతలకు వరం వంటిదని తొగటవీర క్షత్రీయ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శిగా ఆదిలక్ష్మి అన్నారు. నేతన్న నేస్తం లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం గురు, శుక్రవారాల్లో పలు గ్రామాల్లో జరిగింది. సిద్దేశ్వర చేనేత సహకార సంఘ అధ్యక్షుడు కృష్టారావు, త్రిసభ్య కమిటీ సభ్యులు ముప్పూరి నాగరాజు, గొరిగే లక్ష్మీ నారాయణ, చేనేత కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఆర్బీకేల్లో పంటల బీమా జాబితా ప్రదర్శన

మద్దిపూడి: 2022 ఆర్థిక సంవత్సరంలో మండలంలో కంది, పత్తి పంటలు సాగుచేసి దిగుబడి రాక నష్టపోయిన రైతులకు వైఎస్సార్ పంటల బీమా అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్ శుక్రవారం తెలిపారు. దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా జూలై 8 న నిర్వహించే రైతు దినోత్సవం రోజున సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నేరుగా రైతు ఖాతాల్లో నష్టపరిహారం జమచేస్తారన్నారు. 3 తేదీ వరకు స్వీకరించి, తుది జాబితాను ఇస్తారన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

పొన్నలూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని గృహ నిర్మాణశాఖ పీడీ పేరయ్య కోరారు. పొన్నలూరు, రావులకొల్లు గ్రామాల్లోని జగనన్న కాలనీ లేఅవుట్లను శుక్రవారం సందర్శించి అధికారులు, లబ్ధిదారులతో మాట్లాడారు.పొన్నలూరు మండలంలో 1116 మందికి పట్టాలు ఇచ్చి గృహాలు మంజూరు చేయగా ఇందులో 360 మంది వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారన్నారు.



నాడు నేడుతో అభివృద్ధి చెందిన సి. నాగులవరం పాఠశాల



నాడు -నేడు పాఠశాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ (ఫైల్)

సర్కారు బడి.. నూతన సవ్వడి

● నాడు- నేడు పథకంతో మారిన ప్రభుత్వ స్కూళ్ల రూపు రేఖలు

కనిగిరి రూరల్: ప్రస్తుతం ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన వచ్చిన తర్వాత అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరు ముద్ద, జగనన్న విద్యాకానుకతో పాటు కోట్లు వెచ్చించి, నాడు నేడు పథకంలో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారు. ఈ ఏడాది నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని 458 పాఠశాలల్లో 1-10 తరగతులకు చెందిన 29,737 మంది విద్యార్థులకు రూ. 7,13,68,800 విలువ గల జేవీకే (జగనన్న విద్యా కానుక) కిట్లను అందచేశారు. మొదటి విడతలో 154 పాఠశాలలను రూ. 18.5117 కోట్లతో అభివృద్ధి చేశారు. మరో 144 పాఠశాలల అభివృద్ధి పనులు రెండో విడతలో జరుగుతున్నాయి.

మండలం	మొదటి దశ పాఠశాలల సంఖ్య	మొత్తం నిధులు (ఖర్చు చేసిననిధులు)	రెండో విడత స్కూల్స్ సంఖ్య	మొత్తం నిధులు (వర్క్ ప్రోగ్రెస్)
కనిగిరి	35	రూ. 5,12,38,000	46	రూ. 6,20,82,000
సీఎస్‌పురం,	25	రూ. 2,66,31,000	28	రూ. 2,86,67,000
హెచ్‌ఎం పాడు	26	2,23,21,000	11	రూ. 97,00,000
పీసీపల్లి	20	రూ. 2,61,72,000	12	రూ. 1,05,94,000
పామూరు	28	రూ. 3,55,5,8000	27	రూ. 4,06,43,000
వెలిగండ్ల	20	రూ. 2,31,97,000	20	రూ. 2,29,54,000

పాఠశాలల్లో సమూల అభివృద్ధి:



నాడు నాడు పథకంలో అనేక పాఠశాలల అభివృద్ధి పనులు జరిగాయి. ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తెచ్చిన మార్పులతో తల్లిదండ్రులు ఆనందం చెందుతున్నారు.

ఎంఈఓ (జె. ప్రసాద్ రావు, కనిగిరి)

పాఠశాల రూపు రేఖలు మారుతున్నాయి:



పాతపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు రూ 1.48 కోట్లతో, ప్రాథమిక పాఠశాల రూ. 12 లక్షలతో, చీర్లదిన్న పాఠశాల రూ. 19 లక్షలతో, నల్లా రెడ్డి పల్లి పాఠశాలను రూ. 70లక్షలతో అభివృద్ధి చేస్తున్నారు

అట్లా రామచంద్రారెడ్డి (ఎంపీటీసీ చీర్లదిన్నె)

విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది:



ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాలలో సర్కారు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. నాడు- నేడు పథకం కింద అనేక పాఠశాలల్లో కోట్ల రూపాయలతో మౌలిక వసతులు కల్పించారు.

ఆర్. శ్రీనివాసరావు (ఎంఈఓ 2 పీసీపల్లి)

ప్రణాళికా బద్ధంగా పట్టణాభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పక్కన చైర్మన్ గఫార్

● ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: పట్టణాభివృద్ధిలో కౌన్సిల్ సభ్యులంతా సమష్టి ప్రణాళికతో ముందడుగు వేయాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక మున్సిపల్ సమావేశం మందిరంలో శుక్రవారం కౌన్సిల్ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నీటి ట్యాంకర్ల సరఫరాతో ఎక్కువ నిధులు ఖర్చు కావడంతో కొంత నిధులు కొరత వస్తోందని, త్వరలో వెలిగొండ జలాలు కనిగిరికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ట్యాంకర్ల ద్వార జరిగే నీటి రవాణాను అవసరమైన చోటే వినియోగించుకునే విధంగా కమిషనర్, చైర్మన్, కౌన్సిల్ సభ్యులు ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. కౌన్సిల్ సభ్యులు చెప్పిన చిన్న చిన్న తక్షణ సమస్యలను తక్షణం పరిష్కరించాలని కమిషనర్ డీవీఎస్ నారాయణరావును, చైర్మన్ అబ్దుల్ గఫార్‌ను సూచించారు. 2,11,20వ వార్డుల కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, శ్రీ రామ సతీష్, పసుపులేటి దీపలు విన్నవించిన సమస్యలపై తక్షణం స్పందించి విద్యుత్, నీటి సమస్యలను పరిష్కరించాలని, 14వ కౌన్సిలర్ సత్యావతి విన్నపం మేరకు చప్టా నిర్మాణం, శానిటేషన్ చర్యలు చేపట్టాలని కోరారు. 13వ వార్డులో కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన విన్నపం మేరకు స్పందించిన ఎమ్మెల్యే, ఆ వార్డులో వేయాల్సిన 5 కొత్త విద్యుత్ స్థంభాలు ఏమైయ్యాయి? అనే దానిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్లు

పేద వర్గాలు నివసించే తన వార్డులో నీటి, విద్యుత్ రోడ్ల సమస్యలపై చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే బుర్రాకు 5వ వార్డు కౌన్సిలర్ దేవరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. పీతుల దొరువులో సీసీ డ్రైన్, చప్టా, 13 కులాలకు సంబంధించిన శ్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో ఏకలవ్య మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు సహరించడంతో కౌన్సిలర్ శ్రీ రామ సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ సహకారంతో అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్మన్ గఫార్ అన్నారు. కొత్త కౌన్సిల్ ఏర్పడిన తర్వాత రెవెన్యూ రూ. 4కోట్లకు పెంచామన్నారు. ఇప్పటికి 10 ట్రాన్స్‌ఫాంలు ఏర్పాటు చేశామన్నారు. 160 కొత్త పోల్స్‌ను వార్డుల్లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జీజీపీ గ్రాంట్‌కు పనులకు వేసిన పాత కాంట్రాక్టర్‌ను రద్దు చేసి, కొత్త కాంట్రాక్టర్ చే పనులు చేయిస్తామని తెలిపారు. మొత్తం 41 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్. మాణిక్యరావు, కౌన్సిలర్లు పెన్నా నాగమ్మ, దాసరి పద్మ, నక్కా ఉమా, ఎస్కే కరీమున్నిసా, టి. సుజాత, ఎస్కే జాస్మిన్, చోప్పరపు మాధవి, పోతిరెడ్డి రాజా, కోఆప్షన్ సభ్యులు ఎస్కే సాహెరా, అబ్రహం లింకన్, చింతం శ్రీను, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం పేదలకు వరం



సింగరాయకొండ-విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వరికూటి

● నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

సింగరాయకొండ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాలు నూరు శాతం అందించాలనే లక్ష్యంతో రూపొందించిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వరికూటి మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు 99 శాతం ప్రజలకు అందుతుండగా మిగిలిన ఒక్క శాతం అందించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో పాటు ఇటీవల కాలంలో జగనన్న స్పందన, జగనన్నకు చెబుదాం వంటి కార్యక్రమాలు చేపట్టాడన్నారు. ఈ టోకెన్ తీసుకుని లబ్ధిదారుడు క్యాంపు వద్దకు వస్తే క్షణాల్లోనే వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారన్నారు. కొండపి మండలం మిట్టపాలెంలో జరిగిన దాడిపై విలేకరులు ప్రశ్నించగా వరికూటి స్పందిస్తూ అది విలేకరులపై జరిగిన దాడి కాదని.. ఉద్దేశపూర్వకంగా ప్రజలను రెచ్చగొట్టేందుకు వచ్చిన వ్యక్తిపై చేసిన దాడిగా అభివర్ణించారు. 2021లో నూజివీడు పోలీస్‌స్టేషన్‌లో సదరు విలేకరి అని చెబుతున్న వ్యక్తిపై కిడ్నాప్ కేసు నమోదై ఉందన్నారు. సదరు వ్యక్తి తమ కార్యకర్తలపై కుట్రపూరితంగా దాడి చేశాడని దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం ఏర్పడిందన్నారు. కొంతసేపు అక్కడ ఏమి జరుగుతుందో తెలుసుకునే సరికి ఆ వ్యక్తిపై దాడి జరిగిందని తెలిసిందని, కానీ తాను కాపాడి అతనిని సురక్షితంగా ఉంచానని వివరించారు. తాము విలేకరులపై ఎటువంటి దాడులకు పాల్పడలేదని, తమకు విలేకరులపై గౌరవం ఉందన్నారు. తమ కార్యకర్తలపై దాడులు జరిగితే కాపాడుకునే ప్రయత్నం మాత్రమే చేశామని వరికూటి వివరించారు. ఈ ఘర్షణకు ప్రధాన కారణం ఎమ్మెల్యే స్వామి అని ఆరోపించారు. నిన్న జరిగిన దాడిపై విచారణ చేస్తే ఎమ్మెల్యే స్వామి కుట్రకోణం బయటపడిందన్నారు. ఎంపీపీ కట్టాశోభారాణి, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, యన్నాబత్తిన చిన్నా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష



గుడిపాటిపల్లిలో దండోరా వేయిస్తున్న ఎంపీడీఓ సుకుమార్



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి అర్జున్ నాయక్



మాట్లాడుతున్న చైర్మన్ అబ్దుల్ గఫార్



మోపాడులో యాప్‌లో నమోదు పర్యవేక్షిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీడీవో

పామూరు: క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎంపీపీ గంగసాని లక్ష్మి, తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీవో ఊట్ల శ్రీనివాసులు, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. మోపాడు, పడమటి కట్టకిందపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం సచివాలయ సిబ్బంది, వలంటీర్లు జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా యాప్‌లో నమోదు చేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ చప్పిడి వరలక్ష్మి, చల్లా శివయ్య, ఖాదర్‌బాషా, జొన్నలగడ్డ గోవిందయ్య, పాలేటి ప్రేం, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు మాట్లాడుతూ వచ్చిన ప్రతి దరఖాస్తు పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. కౌన్సిలర్లు పోతిరెడ్డి రాజారెడ్డి, టి. సుజాత, వేల్పుల వెంకటేశ్వర్లు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: జగనన్న సురక్ష పథకాన్ని పగడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి అర్జున్‌నాయక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న సురక్ష పథకం నిర్వహణకు ఏర్పాటు చేసిన రెండు టీంలతో పాటు సచివాలయ ఉద్యోగులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఎంపీడీఓ టి. సుకుమార్, తహసీల్దార్ సి. నాగార్జున రెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకానికి ఏర్పాట్లు పూర్తి

వెలిగండ్ల: జగనన్న సురక్ష పథకం అమలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీఓ టి. సుకుమార్, తహసీల్దార్ నాగార్జున రెడ్డి అన్నారు. గుడిపాటిపల్లి, పి. నాగులవరం గ్రామ పంచాయతీల్లో జగనన్న సురక్ష పథకం అమలుకు ఏర్పాట్లను ఎంపీడీఓ, తహసీల్దార్‌లు శుక్రవారం పరిశీలించారు. ఎంపీడీఓ, తహసీల్దార్‌లు మాట్లాడుతూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

ఉలవపాడు: మండల పరిధిలోని చాగల్లు వీరేపల్లిలో నేడు జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చెంచమ్మ తెలిపారు. ఉదయం 9 గంటలకు ఈ రెండు గ్రామాల్లో రెండు మండల టీంల ఆధ్వర్యంలో క్యాంపులు జరుగుతాయని తెలిపారు.

లింగసముద్రం: మండలంలోని యర్రారెడ్డిపాలెం, తిమ్మారెడ్డిపాలెం గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీఓ శేషబాబు శుక్రవారం తెలిపారు. జగనన్న సురక్షలో 11 రకాల సేవలు అందిస్తామన్నారు.

సాయి బాబా ఆలయానికి రూ.3 లక్షల విరాళం




చెక్కు అందజేస్తున్న కేసీపీ సిమెంట్స్ ఎండీ ఇందిరాదత్తు

పామూరు: స్థానిక షిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆలయం వద్ద మహా అన్న ప్రసాదం కోసం కేసీపీ సిమెంట్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి వి.ఎల్. ఇందిరాదత్తు గురువారం రూ.3 లక్షల విరాళం ప్రకటించారు. శుక్రవారం చెక్కును సాయిబాబా ఆలయ చైర్మన్ పబ్బతి వెంకట సుబ్బయ్యకు అందజేశారు. కాగా గతంలో రు.13 లక్షల విరాళం ఇచ్చారు.

పంటల బీమా జాబితాలో సవరణలు తెలియజేయాలి

పీసీపల్లి: వైఎస్సార్ ఉచిత పంటల బీమా జాబితాలో సవరణలు ఏమైన ఉంటే ఆర్‌బీకేల్లో తెలియజేయాలని ఏఓ వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్‌బీకే పరిధిలో సామాజిక తనిఖీ నిమిత్తం పంటల బీమా జాబితా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీపల్లి మండలంలో ఖరీఫ్ 2022 పంటల బీమా పథకం కింద వాతావరణ బేస్డ్ పథకం కింద 14 మంది రైతులకు రూ. 220452, ఈల్డ్ బ్యాంకు స్కీం కింద 3788 మంది రైతులకు మేజరుగా కంది పంటకు సంబంధించి రూ. 193476887 క్లెయిమ్ అయిందని తెలిపారు.

పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి



పనులు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

టంగుటూరు: గ్రామాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి నారదముని సూచించారు. మండలంలోని జయవరం గ్రామంలో హౌసింగ్ డే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, కార్యదర్శి వసుధ, నాయకులు మేదరమిట్ల భరత్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసులు నమోదు

కొండపి: మండలంలోని మిట్టపాలెం గ్రామంలో గురువారం కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్‌బాబు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జరిగిన ఘటనలో కే అజయ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎం .మల్లికార్జునరావు అనే వ్యక్తి మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అలాగే మల్లికార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కే అజయ్‌కుమార్ మీద కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమణయ్య శుక్రవారం తెలిపారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

గుడ్లూరు: ఇసుక అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను గురువారం రాత్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొత్తపేట ఉప్పుటేరు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారని సమాచారం అందుకున్న ఎస్సై ప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు.

ఎంపీఈఓలను క్రమబద్ధీకరించాలి

కందుకూరు రూరల్: వ్యవసాయశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఎంపీఈఓలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్, జిల్లా ప్రత్యేకాధికారి సీహెచ్.హరికిరణ్‌కు ఎంపీఈఓల సంఘం ఓగూరు గ్రామంలో వినతిపత్రం అందజేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా జీవో నంబర్ 693/2014 ద్వారా కాంట్రాక్ట్ పద్ధతిలో 1578 మంది వ్యవసాయ శాఖలో పని చేస్తున్నామన్నారు. 2015లో డీఎస్సీ ద్వారా రోస్టర్ పాయింట్లు ఆధారంగా ఎంపిక చేస్తామన్నారు. రైతు భరోసా కేంద్రాలలో, అగ్రి ల్యాబుల్లో, అగ్రి హబ్‌లలో శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని కోరారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

హనుమంతునిపాడు: విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అధికారులను హెచ్చరించారు. శుక్రవారం ఎంపీపీ గాయం సావిత్ర అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. తొలుత గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు విద్యుత్‌శాఖాధికారులు రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆయన అన్నారు. సొంతస్థలం ఉన్నవారికి వెంటనే ఇంటి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని తహసీల్దార్‌కు సూచించారు. గడప గడపకూ మన ప్రభుత్వం నిధులతో నిర్మిస్తున్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. సీసీ రోడ్లు, ప్రభుత్వ భవనాల పనులు నిధులున్నా ఎందుకు పూర్తి చేయలేదని, అర్ధాంతరంగా పనులను ఎందుకు నిలిపివేశారని ఏఈ చెన్నకేశవులును ప్రశ్నించారు. త్వరితగతిన సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్‌సెంటర్‌లు పూర్తి చేయించాలన్నారు. తాగునీరు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. జగనన్న సురక్ష కార్యక్రమాలు గ్రామాల్లో విజయవంతం చేయాలన్నారు. ఎంపీపీ గాయం సావిత్ర మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. ఎంపీడీవో యం.చంద్రశేఖర్, తహసీల్దార్ ఎస్.హరిబాబు, వైస్ ఎంపీపీ కొదమల బెంజిమేన్, రుద్రపాటి శోభ, ఎంపీటీసీలు, మండల కేంద్ర సర్పంచ్ కత్తి రాజారావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎస్.మధుసూదన్ రెడ్డి, దాసరిపల్లి సర్పంచ్, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, సర్పంచ్ ఎస్.క్రిష్టారెడ్డి, రామక్రిష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లేగదూడల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి



డెయిరీ యజమానితో మాట్లాడుతున్న జిల్లా పశుసంవర్థక శాఖ అధికారిణి డాక్టర్ బేబిరాణి



కారుమంచిలో నట్టల నివారణ మందు వేస్తున్న పశుసంవర్థక శాఖ జేడీ డాక్టర్ బేబీరాణి

టంగుటూరు: పాడిరైతులు లేగదూడల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలని పశుసంవర్థక శాఖ జేడీ బేబీరాణి అన్నారు. మండలంలోని కారుమంచి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన లేగదూడల ప్రదర్శనలో ఆమె పాల్గొన్నారు. పశుసంవర్థక శాఖ ఈఓ డాక్టర్ కాలేషా, ఉప సంచాలకులు డాక్టర్ రమేష్‌బాబు, ఏడీ డాక్టర్ సుధీర్‌బాబు, పశువైద్యులు డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ విజయ మాధవి, డాక్టర్ అనీల్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కె ఉప్పలపాడు(కొండపి): మండలంలోని కే ఉప్పలపాడు గ్రామంలో సీహెచ్ శిశిర్‌కు చెందిన డెయిరీ ఫామ్‌లో గేదెలు మృత్యువాత పడగా శుక్రవారం డెయిరీ ఫారాన్ని పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారిణి డాక్టర్ బేబిరాణి పరిశీలించింది. గత రెండు రోజుల్లో మృత్యువాతపడి చనిపోయిన 6 గేదెలకు సంబంధించి వివరాలను యజమానిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గేదెలకు పోస్టుమార్టం చేసిన డాక్టర్ పేరయ్యను సైతం అడిగి మరికొన్ని వివరాలు జేడీ తెలుసుకున్నారు. పశువులకు పెట్టే దాణా, తాగునీటితో పాటు అనారోగ్యంలో ఉన్న పశువుల రక్త నమూనాలను సేకరించి వీబీఆర్ఐ విజయవాడకు పంపామని ఫలితాలు వస్తాయని డాక్టర్‌లు తెలిపారు. ఫలితాలు వీలైనంత త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామని డెయిరీఫాం యజమానికి జేడీ తెలిపారు. అనారోగ్యంతో ఉన్న పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించమని డాక్టర్ పేరయ్యకు సూచించారు. కార్యక్రమంలో కొండపి పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ యం రవి కుమార్, ఒంగోలు డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఏ రమేష్‌బాబు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.